
హైదరాబాద్ వార్త



# కల్తీ.."కల్లు" తెరవండి సారూ!

- నగరంలో ఇష్టారాజ్యంగా దుకాణాల నిర్వహణ
- కల్లులో క్లోరోఫాం, డైజోఫాం, అల్ప్రాజోలం వినియోగం
- "మామూళ్లు"గా తీసుకుంటున్న ఎక్సైజ్ అధికారులు
- ఏదైనా సంఘటనలు జరిగినప్పుడే హడావిడీ



**హైదాబాద్, జూలై 9,ప్రభాతవార్త:** రోజంతా కష్టపడి అలసటను తీర్చుకునేందుకు అలవాటు చేసుకున్న కల్లు పూర్తిగా కల్తీమయంగా మారి పోవడంతో అమాయక ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. పేద ప్రజల అలవాటును ఆసరాగా చేసుకుని కొందరు వ్యాపారులు లక్షల రూపాయలు వెనకేసుకుంటున్నారు. చౌకగా దొరికే కల్లును సేవించే వారంతా పేద,మధ్య తరగతి వారే కావడంతో భయంకర వ్యాధుల బారిన పడి ప్రాణాలు పోగొట్టుకుని ఎన్నోకుటుంబాలు రోడ్డున పడిన సందర్భాలు అనేకం. ఏదో మారుమూల ప్రాంతాల్లో తయారయ్యే గుడుంబాపై అతి ఉత్సాహం చూపుతూ మద్యం అమ్మకాలపై ప్రత్యేక దృష్టి సారించిన ఎక్సైజ్ అధికారులు కళ్ల ముందే కనిపిస్తున్న కల్తీకల్లుపై ఎందుకు కఠినంగా వ్యవహరించడం లేదన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కల్తీకల్లు అని తెలిసినా అటువైపు కన్నెత్తి చూడకపోవడంపై విమర్శలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా కల్లుగీత సహకార సంఘాల సభ్యులను మధ్య పెట్టి కాంట్రాక్ట్ తీసుకున్న వారే ఈకల్తీ కల్లును తయారుచేస్తున్నట్లు సమాచారం. కల్లు గీత వృత్తిని నమ్ముకుని జీవనం గడుపుతున్న గౌడ కుటుంబాలకు ఉపాధి అవకాశాలను మెరుపర్చడానికి ప్రభుత్వం నగరంలోని 43 కల్లుగీత సహకార సంఘాల ద్వారా 103 కల్లు కాంపౌండ్ లకు అనుమతినిచ్చింది. కానీ గతంలో మాదిరిగానే కొందరు కాంట్రాక్టర్లు కల్లుగీత సంఘాల్లోని సాధారణ సభ్యులను మధ్యపెట్టి పెత్తనం చెలాయిస్తూ ఈకల్తీకల్లు విక్రయాలకు పాల్పడుతున్నట్లు విమర్శలు ఉన్నాయి. కల్లును పెద్దపెద్ద డ్రమ్ముల్లో క్లోరోఫాం,డైజోఫాం,ఆల్ప్రాజోలం వంటి మత్తుపదార్థాలను పెద్దమొత్తంలో కలుపుతూ కల్లుతయారీలో రసాయన పదార్థాలను వాడుతున్నా అధికారులకు పట్టింపే లేకుండా పోతుంది.

**మొక్కుబడిగా షాంపిల్స్ సేకరణ..**

నేతల ఒత్తిడితో నామమాత్రంగానే షాంపిల్స్ తీసుకుంటూ ఆతర్వాత తారుమారు చేస్తూ రిపోర్టులను ఇస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికారులు ముందస్తు సమాచారం ఇస్తూ షాంపిల్స్ కోసం ప్రత్యేకమైన ఏర్పాట్లను చేస్తున్నట్లు తెలుస్తోంది. జిల్లాల నుండి వచ్చే కల్లు కొంతైతే ...దానికి తోడు రసాయనాలతో కూడిన కల్తీకల్లును వేలలీటర్లు అమ్మకాలు జరపడంపై పలు అనుమానాలు తలెత్తుతున్నాయి.ఎలాంటి సంఘటన జరగకముందే ఎక్సైజ్ అధికారులు స్పందించి తగుచర్యలు చేపట్టి కల్తీకల్లును అరికట్టాలని నగరవాసులు కోరుతున్నారు.

**కూకట్‌పల్లిలో కల్తీకల్లు కలకలం..**

నగరంలో కల్తీకల్లుతాగి పలువురు అస్వస్థకు గురైన ఘనటన కలకలం రేపింది. కూకట్‌పల్లి ప్రాంతంలో పలు కల్లుకంపౌండ్‌లలో కల్తీ కల్లు తాగి 19 మంది అస్వస్థతకు గురైన విషయం తెలిసిందే. ఈఘటనలో పోలీసులు ఐదుగురిపై కేసు నమోదు చేసి ఇద్దరిని అరెస్టు చేశారు. అస్వస్థతకు గురైన వారిలో 15 మంది పంజాగుట్టని మ్స్ చికిత్స పొందుతున్నారు. ఇప్పటికే పరిస్థితి విషమించి నలుగురు మృతిచెందారు. ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను ఎక్సైజ్ మంత్రి జూపల్లి కృష్ణారావు పరామర్శించారు. ఘటనకు కారణమైన కల్లు కాంపౌండ్‌ను సీజ్ చేసినట్టు తెలిపారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మరోవైపు.. కల్లు శాంపిల్స్‌ను పరీక్షల నిమిత్తం అధికారులు ల్యాబ్‌కు పంపించారు. బాధితులు సేవించిన మూడు కల్లు కాంపౌండ్లను సీజ్ చేశారు.

# బైరామల్‌గూడ చెరువు కబ్జాలు తొలగిస్తాం

## -హైడ్రా కమిషనర్ రంగనాథ్



బైరామల్‌గూడ చెరువును పరిశీలిస్తున్న హైడ్రా కమీషనర్ రంగనాథ్

**సైదాబాద్, జూలై 9 ప్రభాతవార్త:** ఎల్‌బినగర్ నియోజకవర్గం సాగర్ రింగు రోడ్డు సమీపంలోని బైరామల్‌గూడ చెరువును హైడ్రా కమీషనర్ రంగనాథ్ బుధవారం పరిశీలించారు. బైరామల్‌గూడ చెరువు కబ్జా గురించి రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, హైడ్రా కమీషనర్ రంగనాథ్ దృష్టికి తీసుకువెళ్లడంతో స్పందించిన హైడ్రా కమీషనర్ బుధవారం అధికారులతో కలసి చెరువును పరిశీలించారు. చెరువు మొత్తం విస్తీర్ణం, కబ్జాకు గురైన ప్రాంతం గురించి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమీషనర్ రంగనాథ్ మాట్లాడుతూ అన్ని శాఖల సమన్వయంతో బైరామల్‌గూడ చెరువు కబ్జాలను తొలగిస్తామని అన్నారు. చెరువు స్థలాన్ని కబ్జా చేసి నిర్మించిన అక్రమ నిర్మాణాలను వీలైనంత త్వరగా తొలగించేందుకు చర్యలు చేపడుతామని అన్నారు. త్వరలోనే మరోసారి ఎల్‌బి నగర్‌లో పర్యటించి నియోజకవర్గంలోని అన్ని చెరువులను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు. రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మల్కాజ్‌గిరి ఎంపిగా, టిపిసిసి అధ్యక్షుడిగా ఉన్న సమయంలో బైరామల్‌గూడ చెరువు కబ్జాలపై తీవ్రంగా స్పందించడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి అనుచరులు బైరామల్‌గూడ చెరువును కబ్జా చేయడం వల్ల పలు కాలనీల ప్రజలు వరదనీటితో ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి అండతోనే బైరామల్‌గూడ చెరువు, చాపల చెరువు కబ్జాకు గురైందని ఆయన ఆరోపించారు. ఎల్‌బి నగర్‌లోని చెరువులను పరిరక్షించడానికి అధికార యంత్రాంగం తక్షణమే తగిన చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటి డైరెక్టర్ పన్యాల జైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు సమయాన్ని వృథా చేయొద్దు

## -ఒడిదొడుకులను అధిగమించి లక్ష్యాలను సాధించాలి

## -జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి



విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్ హరిచందన దాసరి

**హైదరాబాద్,జూలై 9,ప్రభాతవార్త:** విద్యార్థులు జీవితంలో వచ్చే ఒడిదుడుకులను ధైర్యం, పట్టుదలతో అధిగమించి తమ లక్ష్యాలను సాధించుకోవాలని జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి అన్నారు. బుధవారం షేక్ పేట సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాలను జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాలలో కౌమార దశలో ఉన్న విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి "గెట్ ఆసమ్" పేరిట జరుగుతున్న వర్క్‌షాప్ లో శిక్షణ పొందుతున్న విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. మానవ జీవితంలో అవరోధాలు, అపజయాలు, ఒడిదుడుకులు సహజమని వాటిని ఎదుర్కొని తమ కలల సాకారానికి విద్యార్థులు కృషి చేయాలన్నారు. చదువుతో పాటు వ్యాయామం చేసి తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. విద్యార్థులు తమ లక్ష్య సాధనలో ఒంటరిగా కాకుండా బృందంగా చేసే ప్రయత్నాలు ఉన్నత ఫలితాలు ఇస్తాయని పేర్కొన్నారు. సివిల్ సర్వీస్ సాధనలో తాను తన మిత్రులు బృందంగా ప్రిపేర్ అయ్యి అందరూ సివిల్ సర్వీసెస్ సాధించామని ఆమె తెలిపారు. సాలీడు ప్రయత్నాలను ఆదర్శంగా తీసుకొని విజయం సాధించిన బ్రూస్ రాజు కథను ఆమె ఉదాహరణగా వివరించారు. టీనేజ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ లలితా ఆనంద్ కౌమార దశలో ఉన్న విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి గెట్ ఆసమ్ పేరిట వర్క్ షాప్ ను నిర్వహించారు. అనంతరం షేక్ పేట సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల / జూనియర్ కళాశాల అభివృద్ధిని జిల్లా కలెక్టర్ సమీక్షించారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్ మరియు ఐఐటీ పరీక్షల లో ఉత్తమ ఫలితాలు సాధించినందుకు, విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు ప్రిన్సిపాల్ ను అభినందించారు.కళాశాల మైదానంలో మొక్క నాటి అలాగే పాఠశాల ఆవరణలో విరివిగా మొక్కలు నాటాలని ఈ సందర్భంగా సూచించారు.

ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బాలస్వామి, అధ్యాపకులు బాలరాజు, బీమయ్య, వివిధ విభాగల అధ్యా పకులు తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూం ఇళ్లను పరిశీలించిన పిఎంఓ ఆఫీస్ డైరెక్టర్ మన్మీత్ కౌర్



డబుల్‌బెడ్‌రూం లబ్ధిదారులతో మాట్లాడుతున్న మన్మీత్‌కౌర్, జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి.కర్ణన్ తదితరులు

**హైదరాబాద్, జూలై 9, ప్రభాతవార్త:** పిఎంఓ ఆఫీస్ డైరెక్టర్ మన్మీత్ కౌర్ బుధవారం నగరంలోని ప్రాంతాల్లో పర్యటించారు. ఖైరతాబాద్ ఇందిరా నగర్, బన్సీలాల్ పేట్‌లోని జివై రెడ్డి నగర్ లో నిర్మించిన రెండు పడకల గదుల నిర్మాణాలు బుధవారం పరిశీలించారు. ముందుగా ఇందిరా నగర్ లో రెండు పడకల నిర్మాణాలను పరిశించించి లబ్ధిదారుల ఇంట్లోకి వెలికి స్వయంగా ఆమె మాట్లాడారు. మంజూరు కానప్పుడు మీరు ఎక్కడ ఉన్నారని లబ్ధిదారులను ఆమె అడిగారు.సముదాయంలో ఏవైనా సమస్యలు, నిర్వహణ ఎలా చేసుకుంటున్నారని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధి మాట్లాడుతూ...సముదాయంలో నిర్వహణ కోసం నిర్మించినా కమర్షియల్స్ షాపులు కిరాయికి ఇవ్వడం జరుగుతుందని, అట్టి సొమ్ముతో సముదాయం లిఫ్ట్, కరెంట్ బిల్లులు చెల్లిస్తున్నట్లు అసోసియేషన్ ప్రతినిధి ఆమెకు వివరించారు. అంగన్వాడీ, బస్తీ దవాఖాన, పాఠశాల దగ్గర్లో ఉన్నాయా అంటూ మహిళా లబ్ధిదారులను అడిగారు. అంగన్వాడీ టీచర్ అందిస్తున్న సేవలు వివరించారు. ఇందిరా నగర్ కాలనీలో దగ్గర లోనే బస్తీ దవాఖానా, అంగన్వాడి, పాఠశాల అన్ని వసతులు ఉన్నాయని లబ్ధిదారులు వివరించారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా అమలు చేస్తున్న పథకాలు అర్హులైన వారికి అందించేందుకు మేళాలు ఏర్పాటుకు అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామన్నారు. పెన్షన్, స్వయం సహాయక సంఘాలు ఆర్థికాభివృద్ధి పొందిన రుణాలు ఎలా సద్వినియోగం చేసుకుంటున్నారని డైరెక్టర్ మహిళలను అడిగి తెలుసుకున్నారు.

పెన్షన్, మహిళల కురుణాలు పొందుతున్నట్లు మహిళలు వివరించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి కర్ణన్, హౌసింగ్ కార్పొరేషన్ ఎం.డి గౌతం, జిహెచ్ఎంసి,హౌసింగ్ కార్పొరేషన్ సిఈలు నిత్యానంద, చైతన్య కుమార్, ఎస్ఈ వెంకట రెడ్డి, నర్సింగ రావు, ఈఈ పివి రవీందర్ , హైదరాబాద్ హౌసింగ్ పిడి పాల్గొన్నారు.

# భర్త తలపై రాయితో కొట్టి హత్య చేసిన భార్య

**మైలార్‌దేవ్‌పల్లి,జూలై 9 ప్రభాతవార్త :** కట్టుకున్న భర్తను ఓ భార్య అతి దారుణంగా హత్య చేసిన సంఘటన మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.పని చేయకుండ ఇంటి వద్దనే ఉంటూ మద్యం తాగి భర్త వేధించటంతో విసిగి పోయిన భార్య భర్తను రాయితో తలపై మోదటంతో సంఘటన స్థలంలోనే మృతి చెందాడు.మైలార్‌దేపల్లి పోలీసుల కథనం ప్రకారం...వట్టెపల్లి ప్రాంతానికి చెందిన షేక్ మహమ్మద్,షేక్ ఫరీదాలు భార్యా భర్తలు.వీరికి ఇద్దరు కుమారులు కలరు.కాగా షేక్ మహమ్మద్ మద్యానికి బానిస కావటంతో పని చేయకుండ గత కొంత కాలంగా ఇంటి వద్దనే ఉంటున్నాడు.మద్యం సేవించి ప్రతీ రోజు భార్య ఫరీదాను వేదిస్తుండేవాడు.విసిగి పోయిన భార్య భర్త షేక్ మహమ్మద్‌ను చంపాలని నిర్ణయించుకుంది. బుధవారం ఇంటిలో షేక్ మహమ్మద్ నిద్ర పోతున్నాడు.అదే సమయంలో ఫరాదా రాయితో మహహ్మాద్ తలపై కొట్టడంతో తలకు గాయాలు అయ్యాయి.సంఘటన స్థలంలోనే మహమ్మద్ మృతి చెందాడు.ఈ కేసును మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు అన్ని కోణాలు నుంచి దర్యాప్తు చేస్తున్నారు.

# గ్యాస్‌కట్టర్లతో కట్ చేసి ఎటిఎంలో చోరీ

**కుత్బుల్లాపూర్, జూలై 9 ప్రభాతవార్త**

నగర శివార్లలో దొంగలు పోలీసులకు సవాల్ విసిరి ఎటిఎం సెంటర్‌లో చోరీకి పాల్పడి అందులో గల క్యాష్‌బాక్సుతో పరారైన సంఘటన జీడిమెట్ల పోలీస్‌స్టేన్ పరిధిలో తీవ్రకలకలం రేపింది. గాజులరామారం రోడ్డులోని మార్కండేయనగర్‌లో నలురురు దొంగలు గ్యాస్‌సిలిండర్‌తో సహ గ్యాస్‌కట్టర్‌తో హెచ్‌డిఎఫ్‌సి, ఆక్సిస్‌బ్యాంక్ ఎటిఎం మిషన్లు ఉన్న ఎటిఎం సెంటర్‌లో చోరీకి పాల్పడ్డారు. కేవలం మూడు గంటల వ్యవధిలో ఎటిఎం సెంటర్ ను గ్యాస్‌కట్టర్ సహాయంతో ధ్వంసంచేసి అందులో క్యాష్ బాక్సు ను దోచుకుపోయారు. అందులో ఎంత నగదు ఉందనేది ఇంకాతెలియరాలేదు. బాలానగర్ డివిజనల్ డిప్యూటీ పోలీసు కమిషనర్ సురేశ్‌కుమార్ తెలిపిన ప్రకారం జీడిమెట్ల పరిధిలోని మార్కండేనగర్‌లో గల హెచ్‌డిఎఫ్‌సి ఎటిఎం సెంటర్ మిషన్ లోని నగదుబాక్సు ను దొంగలు ఎత్తుకెళ్లారు. మంగళవారం రాత్రి రెండుగంటల 45 నిమిషాల నుండి మూడు గంటల 25 నిమిషాల వ్యవధిలో మొత్తం నలుగురు దొంగలు రెండు ద్విచక్రవాహనాలలో వచ్చి ఈ దొంగతనానికి పాల్పడినట్లు డిసిపి సురేశ్‌కుమార్ తెలిపారు. బుధవవారం తెల్లవారుజాము 3.37 గంటల సమయంలో రాత్రి ముంబయ్ హెచ్‌డిఎఫ్‌సి కేంద్రం నుండి పోలీస్‌విభాగానికి ఎటిఎం దోపిడీపై సమాచారం వచ్చినవెంటనే ఒక సబ్‌ఇన్‌స్పెక్టర్‌తోపాటు పోలీసు బృందం సంఘటన స్థలానికి వెళ్లారు. క్షుణ్ణంగా పరిశీలించగా డబ్బులు ఇన్‌స్టాల్ చేసే బాక్సు ను గ్యాస్‌కట్టర్‌తో కట్‌చేసి దోపిడీకి పాల్పడినట్లు గుర్తించి బాలానగర్ డిసిపి సురేశ్‌కుమార్‌కు తెలిపారు. బాలానగర్ డిసిపి సురేశ్‌కుమార్ విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుతం కొన్ని ఆధారాలు లభించాయని వారు ఎక్కడినుండి వచ్చారు, ఎలా వెళ్లారనే విషయాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నట్లు తెలిపారు. సంఘటన స్థలానికి బాలానగర్ ఎసిపి నరేశ్‌రెడ్డి, జీడిమెట్ల సర్కిల్‌ఇన్‌స్పెక్టర్ గడ్డం మల్లేశ్, జీడిమెట్ల డిటెక్ట్వ్ సర్కిల్‌ఇన్‌స్పెక్టర్ ఎస్.కనకయ్యలు పోలీసు బృందాలతో చేరుకుని నాలుగు బృందాలుగా ఏర్పడి గాలింపు చర్యలు చేపట్లారు.

# పోలీస్ స్టేషన్ల నూతన భవనాలు,ఆధునీకరించిన పోలీస్ కమిషనర్ కార్యాలయం ప్రారంభం

## -పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్




**చార్మినార్, జూలై 9 ప్రభాతవార్త :** హైదరాబాద్ పాతబస్తీలో నూతనంగా నిర్మించిన ఛత్రినాక ట్రాఫిక్ పోలీస్ స్టేషన్,శాలిబండ పోలీస్ స్టేషన్‌ల నూతన కొత్త భవనాలతో పాటు ఆధునీకరించిన పురానీ హవేలిలోని పోలీస్ కమిషనర్ కార్యాలయాన్ని బుధవారం రాష్ట్ర రవాణా,బి.సి.సంక్షేమ శాఖల మంత్రి పొన్నంప్రభాకర్ హైదరాబాద్ ఎంపి అసదుద్దీన్ ఓవైసీతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ది కొత్వాల్ హౌస్ పురానీ హవేలి భవనాన్ని తిరిగి వాడుకలోకి తీసుకువచ్చి దానికి పూర్వ వైభవం తీసుకు రావటానికి కృషి చేసిన ప్రతీ ఒక్కరికి అభినందనలు తెలిపారు.నగరంలోని ప్రతీ పోలీస్ స్టేషన్ పరిధిలో మరిన్ని సిసి కెమెరాలు పెంచటానికి నిధులు ఇస్తామని ఆయన తెలియజేశారు. కార్యాలయం పురానీహవేలిలో ఉండేదని,దీనిని ది కొత్వాల్ హౌస్ అనే పిలిచే వారని 1920 నుంచి 2002 వరకు పోలీస్ ప్రధాన కార్యాలయంగా పని చేసిందని తెలిపారు.నాలుగు సంవత్సరాలు క్రితం భవనం పై కప్పు కూలటంతో పడగొట్టాలని అనుకున్నారని ఆయన తెలియజేశారు.పునరుద్దణ కోసం ఏసి అర్బన్ డెవలప్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్,గ్రీన్‌కో గ్రూప్ వారు మందుకు వచ్చి భవనం పునరుద్దణకు అయ్యే ఖర్చు మొత్తం భరిస్తామని చెప్పారని, 2022 డిసెంబరులో పునరుద్దరణ పనులు ప్రారంభం అయ్యాయని, చారిత్రక కట్టడాన్ని తిరిగి కాపాడినందుకు అందరికి ఆయన అభినందనలు తెలిపారు.కాగా కాలాఫత్తర్ పోలీస్ స్టేషన్ నూతన భవాన్ని నగర పోలీస్ కమిషనర్ సివి ఆనంద్ ప్రారంభంచారు.ఈ కార్యక్రమంలో ఎంపి అసదుద్దీన్ ఓవైసీ,రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్,ఎమ్మెల్సీ మీర్జా రియాజ్ ఉల్ అఫెంధీ,చార్మినార్,బహదూర్‌పుర ఎమ్మెల్యేలు మీర్ జుల్ఫికర్ అలీ,మహ్మాద్ ముబీన్,అడిషనల్ సిపి క్రైమ్ విశ్వ ప్రసాద్,జాయింట్ సిపి ట్రాఫిక్ జోయల్ డేవిస్,సౌత్ జోన్ డిసిపి స్నేహా మెహ్రా,విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్సుమెంట్ డైరెక్టర్ ఎఆర్.శ్రీనివాస్,పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఎండి ఎం.రమేష్ రెడ్డి, డిసిపి ఎస్‌బి అపూర్వరావు,సిఎఆర్ హెడ్ క్వార్టర్స్ డిసిపి రక్షిత కృష్ణమూర్తి,ట్రాఫిక్ డిసిపి వెంకటే శ్వర్లు,సౌత్ ఈస్ట్ జోన్ డిసిపి చైతన్య కుమార్‌తో పాటు పాతబస్తీలోని ఏసిపిలు.సిఐలు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ భారీ ర్యాలీ



దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా భారీ ర్యాలీ నిర్వహించిన దృశ్యం

**చిక్కడపల్లి, జూలై 9 ప్రభాతవార్త:** దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా కేంద్ర కార్మిక సంఘాలైన ఎఐటియుసి, ఐఎన్టియుసి, సిఐటియు, హెచ్ఎంఎస్, టియుసియు, ఐఎఫ్టియు, బిఆర్టియు, టిఎన్టియుసి, ఎఐయుసిటిసిల, ఎస్కెఎం, రిటైర్డ్ ఉద్యోగుల సంఘాల ఆధ్వర్యంలో హైదరాబాద్ బాగ్లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం నుంచి ఇందిరా పార్క్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో కేంద్ర కార్మిక సంఘాలతో పాటు వాటిని అన్ని అనుబంధ సంఘాలు, కిసాన్ సంయుక్త మోర్చ, వ్యవసాయ కార్మిక సంఘాలు, సిపిఐ, సిపిఐ(ఎం)తో పాటు వామపక్ష పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ ర్యాలీలో ఎటియుసి రాష్ట్ర అధ్యక్షులు ఎం.డి.యూసుఫ్, ప్రధానకార్యదర్శి ఎస్. బాలరాజ్ , ఉపప్రధానకార్యదర్శి ఎం.నరసింహా, కార్యదర్శి బి. వెంకటేశం, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ప్రధానకార్యదర్శి పశ్యపద్మ, వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు కె.కాంతయ్య, సిపిఐ హైదరాబాద్ నగర సమితి సహాయ కార్యదర్శి కపతం యాదగిరి, సిఐయుటి నాయకులు సాయిబాబా, పాలడుగు భాస్కర్, టియుసియు నాయకురాలు ఎస్.ఎల్. పద్మ, బిఆర్టియు నాయకులు రాంబాబు యాదవ్ తదితరులు పాల్గొన్నారు. కార్మిక లోకం ఎన్నికల వేళా రాజకీయ పరిణితి చూపితే అధికారం ఎర్ర జెండాలదే ః కూనం నేని సాంబశివరావు ఈ ర్యాలీని ఉద్దేశించి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ యావత్తూ కార్మిక వర్గ వ్యతి రేక విధానాలను నిరసిస్తూ దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో 35 కోట్లమంది భాగస్వామ్యమై విజయవంతం చేశారని తెలిపారు.సమస్యలు వచ్చినప్పుడు కార్మికులు రోడ్లకు పైకి రావడమే కాదు..ఎన్నికలప్పుడు రాజకీయ పరిణితి చూపి రాజకీయ నిర్ణయం చేయాల్సిన సమయంలో మన పాత్ర ఎక్కడ ఉందని ఆలోచన చేయాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం రైల్వే, బ్యాకింగ్, ఇన్సురెన్స్ తదితర ప్రభుత్వ రంగ సంస్థలే కాకుండా చివరికి రక్షణ రంగాన్ని సైతం ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లో పెట్టి కేవలం పరిపాలన రంగాన్ని మాత్రం వారి చేతుల్లో పెట్టుకున్నరన్నారు. కార్మిక, కర్షక ప్రజా వ్యతిరేక విధానాలు అమలు చేస్తే సహించబోమంటే దేశ వ్యాప్తంగా కోట్లాది మంది కార్మికులు, కర్షకులు, నిరుపేద ప్రజలు రోడ్లపైకి వచ్చి ప్రధాని మోదీ హెచ్చరికలు చేశారన్నారు.



## బోడుప్పల్ టెలిఫోన్ కాలనీలో రేణుక ఎల్లమ్మ కళ్యాణం

-పాల్గొన్న ఎంపి ఈటల రాజేందర్, ఎమ్మెల్యే మల్లారెడ్డి



శ్రీ రేణుక ఎల్లమ్మ కళ్యాణానికి హాజరైన మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ,మాజీ మేయర్ సామల బుచ్చిరెడ్డి , కాలనీ అధ్యక్షులు ఏ ప్రభాకర్ రెడ్డి, టెలిఫోన్ కాలనీ సభ్యులు తదితరులు

**బోడుప్పల్, జూన్ 9 ప్రభాతవార్త**

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ టెలిఫోన్ కాలనీలో శ్రీ రేణుక ఎల్లమ్మ కళ్యాణం ఘనంగా నిర్వహించారు . కళ్యాణోత్స వానికి మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ , మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి హాజరైనారు. శ్రీ రేణుక ఎల్లమ్మ టెంపుల్ శాశ్వత ధర్మకర్త ,బోడుప్పల్ మాజీ మేయర్ సామల బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో శ్రీ రేణుక ఎల్లమ్మ కళ్యాణానికి భారీ ఎత్తున ఏర్పాటు చేసి కల్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు.నరేష్ గురు స్వామి ఆధ్వర్యంలో పుట్టగమ్మ్ము తెచుట, కళాకారుల ఆటపాటలతో , మహిళలు బోనాలతో భారీగా విచ్చేసి అమ్మవారికి మొక్కులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు మంద సంజీవరెడ్డి ,మాజీ డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మీ రవి గౌడ్,మాజీ కార్పొరేటర్లు కొత్త శ్రీవిద్య చక్రపాణి గౌడ్, బందారం అంజలి శ్రీధర్ గౌడ్ , కాటపల్లి లత రామచంద్రారెడ్డి , సామల పవన్ రెడ్డి , బిజెపి నాయకులు గోనె శ్రీనివాస్, రాసాల నరసింగరావు యాదవ్ ,బిజెపి ఈస్ట్ జోన్ అధ్యక్షులు ఎరుపుల మహేష్ , ప్రధాన కార్యదర్శి తుప్పత్ ఆనంద్ , బి ఆర్ ఎస్ యూత్ నాయకులు సామల మనోహర్ రెడ్డి, టెలిఫోన్ కాలనీ అధ్యక్షుడు ఎ .ప్రభాకర్ రెడ్డి , ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్,కోశాధికారి కేబీ నరసింహ,కాలనీ సభ్యులు ధర్మారెడ్డి, మహేందర్, రమేష్ గౌడ్, గాజుల శ్రీనివాస్ గౌడ్, సుధాకర్ రెడ్డి,బాల్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌కు వినతి పత్రం ఇచ్చిన ఎమ్మెల్యే మల్లారెడ్డి, తోటకూర వజ్రేష్ యాదవ్



మేడ్చల్ కలెక్టర్ మను చౌదరికి వినతిపత్రం ఇస్తున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి ,తోటకూర వజ్రేష్ యాదవ్, తోటకూర అజయ్ యాదవ్, మంద సంజీవరెడ్డి , దళిత సంఘం నాయకులు

**బోడుప్పల్ ,జూలై 9 ప్రభాతవార్త :**

బోడుప్పల్ దళిత భూమి సర్వేనెంబర్ 63/2 నుండి 63/25. 234 ఎకరాలు ల్యాండ్ పులింగ్ ఆగిపోయిన భూమి జిల్లా కలెక్టర్ మాను చాదరి కి బోడుప్పల్ దళితుల భూమి వెంటనే ల్యాండ్ పులింగ్ చేయాలి . ఒక రైతుకు 3300 గజాలు వెంటనే అలాట్ మేంట్ ఇవ్వాలి అని కోరడం జరిగింది. 15 రోజులలో అలాట్మెంట్ లెటర్ ఇస్తానాని అని కలెక్టర్ హామీ ఇవ్వడం జరిగింది . ఈ సమావేశం లో మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి , మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్ ,బోడుప్పల్ మాజీ మేయర్ అజయ్ యాదవ్ , మాజీ జెడ్పిటిసి సభ్యులు మంద సంజీవ రెడ్డి, మేడ్చల్ బిగ్ బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్ , బి ఆర్ ఎస్ ప్రధాన కార్యదర్శి మీసాల కృష్ణ, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు రాపోలు ఉపేందర్, మాజీ కార్పొరేటర్లు చీరాల నరసింహ,దానగళ్ళ యాదగిరి ,కీసరగుట్ట డైరెక్టర్ రాపోలు శంకరయ్య,చిన్నంగాళ్ళ కుమార్, చంటి శ్రీను, కే నర్సింహ, మీసాల యాదగిరి, రాపోలు రామస్వామి, అంబేత్కర్ సంఘము నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎస్‌కెడినగర్‌లో సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తా : అరవింద్ రెడ్డి




ఎస్.కె.డి.నగర్ లో సమస్యలు తెలుసుకుంటున్న అరవింద్ రెడ్డి

**వనస్థలిపురం. జులై.9.ప్రభాతవార్త :**

బి.యన్.రెడ్డి.నగర్ డివిజన్ లోని శ్రీకృష్ణదేవరాయనగర్‌లో సమస్యలను స్థానిక ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని బి.యన్.రెడ్డి.నగర్ డివిజన్ బి.ఆర్.ఎస్. అధ్యక్షుడు కటికరెడ్డి అరవింద్ రెడ్డి తెలిపారు. బుధవారం కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధుల తో కలిసి కాలనీలో పర్యటించారు.ఎమ్మెల్యే మంజూరు చేయించిన భూగర్బ డ్రైనేజీ పనులను ఈ సందర్భంగా కాలనీ ప్రతినిధులతో కలిసి పర్యవేక్షించారు.అనంతరం డి.పి.యస్.స్కూల్ వెనుక వైపు ఉన్న పార్కులో ఎమ్మెల్యే మంజూరు చేయించిన ఓపెన్ జిమ్ ను ప్రారంభించి,ప్రజలకు ఉపయోగం లోకి తీసుకురావాలని కోరారు.శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం నుండి డి.పి. ఎస్. స్కూల్ వరకు నూతన రోడ్డు ను నిర్మించాలని అరవింద్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి ,పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో కాలనీ గౌరవాధ్యక్షుడు టి.అమరెందర్ రెడ్డి,కాలనీ ప్రతినిధులు సోమిరెడ్డి, జానకి రామారావు, వెంకటరమణ, జంగారెడ్డి,తులసిరెడ్డి, నారాయణరెడ్డి, రఘుపతి రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాల సంక్షేమం

: ఎస్‌సి కార్పొరేషన్ ఛైర్మన్ నగరిగారి ప్రీతమ్



ఛైర్మన్ నగరిగారి ప్రీతమ్‌ను సన్మానిస్తున్న పత్తి కుమార్, సుధేష్ కుమార్‌లు

**సైదాబాద్, జూలై 9 ప్రభాతవార్త:** ఎస్‌సి కార్పొరేషన్ ఛైర్మన్‌గా నగరిగారి ప్రీతమ్ బాధ్యతలు చేపట్టి ఏడాది గడిచిన సందర్భంగా మేడ్చల్ జిల్లా ఎస్‌సి సెల్ అధ్యక్షుడు పత్తి కుమార్, హైద్రాబాద్ జిల్లా ఎస్‌సి సెల్ అధ్యక్షుడు సుధేష్ కుమార్‌లు మర్యాద పూర్వకంగా ఆయనను కలసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నగరిగారి ప్రీతమ్ చేత కేక్ కట్ చేయించారు. ఈ సందర్భంగా పత్తి కుమార్ మాట్లాడుతూ పార్టీలో కష్టపడ్డ కార్యకర్తలను గుర్తించి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు బుగ్గ మైసయ్య, పులిగిల్ల బాలయ్య, చిరుమర్తి రాజు, గంధం రాజశేఖర్, శివ, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# నేరెడ్‌మెట్‌లో కుక్క కాటుకు బాలుడు మృతి

-జన ఆవాసాల మధ్యన విచ్చలవిడిగా శునకాలు
-భయబ్రాంతులకు గురవుతున్న మహిళలు,చిన్నారులు
-నిద్రవస్థలో వెటర్నరీ శాఖ అధికారులు
-కన్నీటి సంద్రంలో బాలుడు తల్లిదండ్రులు



మృతి చెందిన బాలుడు



స్థానికుల ఫిర్యాదుతో కుక్కలను పట్టుకుంటున్న అధికారులు



గుంపులు గుంపులుగా ఉన్న విధికుక్కలు

**నేరెడ్ మెట్, జులై 9,ప్రభాతవార్త :** కుక్క కాటుకు బాల్యం అందని లోకానికి చేరుకోవడంతో మృతి చెందిన బాలుడి తల్లిదండ్రుల సొకాన్ని స్థానికులకు కంటతడి పెట్టించింది. వివరాల్లోకి వెళితే నేరేడ్ మెట్, కేశవ నగర్ లో ప్రేమ్ తన భార్య పిల్లలతో నివాసం ఉంటూ కాకతీయ నగర్ లో గప్చుప్ బండి నిర్వాహణ చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ప్రేమ కొడుకు ప్రసాద్ ఇంటి ముందు ఆడుకుంటుండగా కుక్క కాటుకు గురయ్యాడు. దీంతో తల్లిదండ్రులు ఆస్పత్రికి తరలించిన అనంతరం చికిత్స పొందుతూ బుధవారం ఉదయం మృతి చెందాడు. కేశవ నగర్ లో విరివిగా కుక్కలు ఉండడంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు. కుక్క కాటుకు బలి కావడం తో ప్రాణాలను పోగొట్టుకుంటున్నారు. స్థానిక నాయకులు అమర్ గౌడ్, ప్రముఖ సంఘ సేవకులు షేర్ల అనిల్ సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయగా బుధవారం ఉదయం స్థానికంగా ఉన్న కుక్కలను వెటర్నరీ అధికారి డాక్టర్ మారుతి ఆధ్వర్యంలో డాగ్ క్యాచర్స్ ఎనిమిది కుక్కలను వ్యాన్ లో తీసుకెళ్లారు. నేరేడ్మెట్ పరిధిలో పలు కాలనీలో కుక్కల బెడద తీవ్రంగా ఉన్నప్పటికీ అధికారులు చర్యలు తీసుకోవడం లేదంటూ స్థానిక కాలనీవాసులు పేర్కొంటున్నారు. ప్రధానంగాకాకతీయ నగర్, దేవి నగర్, సైనిక్ నగర్, రైతు బజార్,సీతారాం నగర్ తదితర ప్రాంతాల్లో కుక్క బెడద ఎక్కువగా ఉంది.భావితరాలకు అందాల్సిన బాల్యం చిరు ప్రాయంలోనే కుక్క కాటుకు బలి కావడం తో కాలనీ వాసులకు కండతడి పెట్టించింది. అధికారులు ప్రధానంగా ప్రధాన రహదారులు, కాలనీలలో కుక్కల బెడద లేకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి : ఇన్‌స్పెక్టర్ అశోక్ కుమార్

**మలక్ పేట ,జూలై 9, ప్రభాతవార్త:** వాహనదారులు ట్రాఫిక్ నియమ, నిబంధనలను పాటించాలని మలక్ పేట్ ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ అశోక్ కుమార్ పేర్కొన్నారు. ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ అశోక్ కుమార్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ నియమ, నిబంధనలపై అవగాహన కార్యక్రమాలను చేపట్టారు .ఇందులో భాగంగా కాలుష్యకారక వాహనాలపై, ఆటోలపై ప్రత్యేక డ్రైవ్ ను చేపట్టారు. కాలుష్యాన్ని వెదజల్లుతున్న లారీలను, నియమ నిబంధనలు అతిక్రమించి 8 మంది విద్యార్థులను తీసుకెళ్తున్న ఆటోను పట్టుకుని పోలీస్ స్టేషన్ తరలించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ అశోక్ కుమార్, ఎస్ ఐ రాము లు డ్రైవర్లకు ట్రాఫిక్ నియమ, నిబంధనల గురించి కౌన్సిలింగ్ కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా దిల్ షుక్ నగర్ ఆటో స్టాండ్ లోని డ్రైవర్లకు ట్రాఫిక్ నియమ, నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటోలలో పరిమితికి మించి పిల్లలను తీసుకుని వెళ్లితే కేసు నమోదు చేయడం జరుగుతుందని, చట్ట ప్రకారం చర్యలు చేపడతామని పేర్కొన్నారు. వాహనాలకు సంబంధించిన సర్టిఫికెట్లు చెల్లుబాటు అయ్యే విధంగా చూసుకోవాలని సూచించారు నియమ నిబంధన అతిక్రమిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.



ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పిస్తున్న ఎస్సై రాము తదితరులు

## రోహింగ్యాల వివరాల శ్వేత పత్రాన్ని ప్రభుత్వం విడుదల చేయాలి: శంకర్‌రెడ్డి

**సరూర్‌నగర్, జూలై 9 ప్రభాతవార్త:** శరణార్థుల పేరిట హైదరాబాద్ శివార్లలో నివసిస్తూ రోజు రోజుకీ సమస్యగా మారుతున్న రోహింగ్యాల సమగ్ర వివరాలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేయాలని తెలంగాణ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, సింగిల్ విండో మాజీ ఛైర్మన్ కొలన్ శంకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలంలోని బడంగ్‌పేట్‌లో బుధవారం పలువురు బిజెపి నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శంకర్‌రెడ్డి మాట్లాడుతూ గత యుపిఎ పాలనలో అప్పటి ప్రధానిగా మన్మోహన్‌సింగ్, యుపిఎ ఛైర్‌పర్సన్‌గా సోనియా గాంధీ ఉన్న సమయంలోనే బర్మా నుండి రోహింగ్యాలు శరణార్థులుగా రావడం జరిగిందని గుర్తు చేశారు. అయితే హైదరాబాద్‌కు ఆనుకొని ఉన్న మహేశ్వరం నియోజకవర్గంలోని బాలాపూర్ పరిసరాల్లో ఏర్పాటు చేసిన శిబిరాల్లో ఉంటున్న రోహింగ్యాలు సంఘ విద్రోహ శక్తులుగా, క్రిమినల్స్‌గా మారి శాంతిభద్రతలకు సవాల్‌గా మారుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. హత్యలకు సైతం పాల్పడి పోలీస్ రికార్డుల్లోకి ఎక్కారని ఆయన వెల్లడించారు. అయితే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రోహింగ్యాలకు సంబంధించి నివేదిక ఇవ్వాలని కేంద్రం కోరితే ఎంఐఎంకు తొత్తులుగా మారిన బిఆర్‌ఎస్, కాంగ్రెస్‌లు ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తున్నాయని ఆయన ఆరోపించారు. రోహింగ్యాల వ్యవహార శైలితో ప్రజల్లో భయాందోళనలు ఉన్న నేపథ్యంలో వారిని వారి దేశానికి తిప్పి పంపాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ఈ మేరకు హైదరాబాద్‌తో పాటు శివారు ప్రాంతాల్లో ఉంటున్న రోహింగ్యాల పూర్తి వివరాలు బహిర్గతం చేయాల్సిన ఆవశ్యకత ఉందని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి రోహింగ్యాలకు సంబంధించి శ్వేత పత్రం విడుదల చేయాలని శంకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు చీలంపల్లి రాజశేఖర్, నరేంద్రచారి, రామిడి మహేందర్‌రెడ్డిలు పాల్గొన్నారు.



ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్న కొలన్ శంకర్‌రెడ్డి

## కార్మికులకు అండగా నిలుస్తాం..వారి సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావిస్తాం

మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

**సరూర్‌నగర్, జూలై 9 ప్రభాతవార్త:** కార్మికుల సమస్యలను శాసనసభలో ప్రస్తావించి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తామని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి స్పష్టం చేశారు. దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె నేపథ్యంలో బుధవారం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట సమ్మె చేస్తున్న కార్మికులను పలుకరించిన ఆమె వారికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా సబితారెడ్డి కార్మికులతో పాటు టెంటు కింద కూర్చొని వారు ఎదుర్కొంటున్న సమస్యలు, డిమాండ్లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కార్మికులు ప్రస్తావించిన డిమాండ్లన్నీ న్యాయ సమ్మతమైనవేనని అన్నారు. కార్మికులకు తప్పక న్యాయం జరిగే వరకు వారి పక్షాన నిలబడి అండగా ఉంటామని ఆమె హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ కార్మికులు, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఉద్యోగులు, ఆర్‌పిలలతో పాటు బడంగ్‌పేట్ మాజీ ఎంపిటిసి పెద్దబావి ఆనంద్‌రెడ్డి, కార్పొరేషన్ బిఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు రామిడి రాంరెడ్డి, మాజీ కార్పొరేటర్లు పెద్దబావి శ్రీనివాస్‌రెడ్డి, ఏనుగు రాంరెడ్డి, నాయకులు భీమిడి జంగారెడ్డి, లిక్కి కృష్ణారెడ్డి, బోయపల్లి శేఖర్‌రెడ్డి, నందినేని నరేందర్‌రెడ్డి, గట్టు మహిపాల్ పాల్గొన్నారు.



సార్వత్రిక సమ్మె చేస్తున్న బడంగ్‌పేట్ కార్పొరేషన్ మహిళా పారిశుధ్య కార్మికులను పలుకరించి మద్దతు తెలుపుతున్న సబితా ఇంద్రారెడ్డి

## తుర్కయంజాల్ మున్సిపాలిటీలో పర్యటించిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, హైడ్రా కమిషనర్ రంగనాథ్

**తుర్కయంజాల్ జూలై 9 (ప్రభాతవార్త) :** తుర్కయంజాల్ మున్సిపాలిటీ మాసబ్ చెరువులోని అక్రమ కట్టడాలను ఎఫ్ టి ఎల్ పరిధిని మరియు మాసబ్ చెరువులో మునిగిన ఇండ్లను అదేవిధంగా ఇంజాపూర్ పరిధిలోని గత ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ స్థలాలను అదేవిధంగా దీలాన్ ఖాన్ చెరువు పరిసర ప్రాంతాలను హైడ్రా కమిషనర్ రంగనాథ్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి వారు బుధవారం మాట్లాడుతూ మాసబ్ చెరువు ను కబ్జా చేసిన వారిని కఠిన చర్యలు తీసుకుంటామని వారు అన్నారు,ఎక్కడైతే చెరువులో అక్రమ కట్టడాలు చెరువు ఆక్రమం గురైన టు ఖచ్చితమైన ఆధారాలు సేకరించి ప్రభుత్వం దగ్గర ఉన్న సర్వే మ్యాప్స్ పరిశీలించి ఇంకా మరిన్ని ఆధారాలతో చెరువును కబ్జా కాకుండా కాపాడుతామని. కబ్జా చేసిన వారిపై కఠిన చర్యలు ప్రభుత్వం తీసుకుంటుందని చెప్పారు. అదే విధంగా హైడ్రా కమిషనర్ ఏవి రంగనాథ్ వారు మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి వారి అభ్యంతర వరకు హైడ్రాధికారుల బృందం స్థానికంగా ఉండే అధికారులు ఇక్కడ ఉండే ప్రజాప్రతినిధులు ఇక్కడ మేమంతా కలిసి కూడా డబల్ బెడ్ రూమ్ బిల్డింగ్ ఇన్స్పెక్షన్ చేయడం జరిగింది. ప్రధానంగా ఇన్స్పెక్షన్ లో వరదలు రావడానికి కారణం ఏమిటి ఇక్కడ నాలాలన్నీ కబ్జాకు గురై డబల్ బెడ్ రూమ్ ఇండ్లకు పెద్ద ముప్పు సమస్య ఏర్పడే అవకాశం ఉంది ఇక్కడ ఉన్నటువంటి కాలనీలు కూడా వరదల్లో మునిగే అవకాశం ఉందని కాలనీ ప్రజలు ఇబ్బందులు పడే అవకాశం ఉందని అన్నారు ఇప్పుడు చూస్తే తుర్కయంజాల్ మున్సిపాలిటీ ఇంజాపూర్ తొరూర్ ఈ ప్రాంతం ఇప్పుడిప్పుడే డెవలప్ అవుతున్న ప్రాంతాలు ఇక్కడ డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కుంట లో కట్టడం జరిగింది సెల్లర్లో మూడు నాలుగు అడుగులు నీళ్ల నిలవడం జరిగింది ఇక్కడ కోట్లు పెట్టి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టినారు. ఇప్పుడు గిట్ల మనము మేల్కొని జాగ్రత్త తీసుకోకపోతే ప్రజలు బలైపోతారని వారు అన్నారు.తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలో వివిధ చెరువులు, కుంటలు, మరియు కాలువలు, అక్రమాలపై తనిఖీలు చేస్తున్నామని అక్రమ నిర్మాణాలు తొలగించడం పై దుస్థితి సాధిస్తామని సమస్యలపై స్థానికుల ఫిర్యాదులను స్వీకరించామని అభివృద్ధి కోసం యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి, తుర్క యంజాల్ కమిషనర్ కె.అమరేందర్ రెడ్డి, అబ్దుల్లాపూర్మెట్ మండల్ ఎమ్మార్వో సుదర్శన్ రెడ్డి, హైడ్రా విచారణ అధికారి బాచిరెడ్డి, ఇరిగేషన్ డి ఈ ఈ చెన్నకేశవరెడ్డి , ఏ ఈ ఈ వంశి, బిక్షపతి, గుండ్లపల్లి ధన రాజ్ గౌడ్, బిజెపి ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి బచ్చిగళ్ళ రమేష్, బొక్క వంశిధర్ రెడ్డి పాల్గొన్నారు.



## సిఎం రిలీఫ్ ఫండ్ పేదల పాలిట వరం

: కార్పొరేటర్ రాజశేఖర్ రెడ్డి



సిఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేస్తున్న కార్పొరేటర్ రాజశేఖర్ రెడ్డి

**సైదాబాద్, జూలై 9 ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి సహాయనిధి పేదల పాలిటవరమని లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్ రెడ్డి అన్నారు. డివిజన్‌కు చెందిన ముద్దం వెంకటయ్య గుండె సంబంధిత సమస్యతో బాధపడుతూ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్నాడు. అనంతరం కార్పొరేటర్ రాజశేఖర్‌రెడ్డి సహకారంతో సిఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకోగా రూ.60 వేలు మంజూరయ్యాయి. సదరు చెక్కును బుధవారం వార్డు కార్యాలయంలో వెంకటయ్యకు కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం రిలీఫ్ ఫండ్ పేదల పాలిట ఆపన్నహస్తమని అన్నారు.

## అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి



కార్పొరేటర్ అరుణ రవీందర్‌రెడ్డి

**సైదాబాద్, జూలై 9 ప్రభాతవార్త:** సైదాబాద్ డివిజన్‌లో జరిగే అభివృద్ధి పనుల్లో నిర్దేశిత నాణ్యతా ప్రమాణాలను పాటించాలని కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి అధికారులకు సూచించారు. మాధవనగర్ కాలనీలో చేపడుతున్న యుజిడి పనులను పరిశీలించిన అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్‌లో అసరమైన చోట నూతనంగా యుజిడి నిర్మాణాన్ని చేపడుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానికులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనులను ప్రారంభించిన కార్పొరేటర్



రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న అరుణాసురేందర్‌యాదవ్

**ఎల్.బి.నగర్, జులై 9 ప్రభాతవార్త:** నాగోల్ డివిజన్ పరిధిలోని బండ్లగూడ శ్రీరేణుక ఎల్లమ్మ గుడి దగ్గర నుంచి రూ.12 లక్షల వ్యయంతో నూతన సీసీ రోడ్డు పనులను నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణసురేందర్‌యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డివిజన్లో వేగవంతంగా అభివృద్ధి పనులను నిర్వహిస్తున్నామని అన్నారు. నాగోల్ డివిజన్‌లోని వివిధ సిసి రోడ్ల మరమ్మత్తుల పనులు, నూతన సీసీ రోడ్లు గురించి ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్‌పాటిల్‌ని కలిసి వివరించారు. ఈ కార్యక్రమంలోనాగోల్ డివిజన్ బిజెపి నాయకులు సిద్ధల ఐలయ్య. పంగ శ్యామ్‌కుమార్. అరుణ. యాదయ్య. జగతయ్య. ప్రసాద్. నాగేష్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.


## కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం: ఉప్పల



కాంగ్రెస్ కండువా కప్పును ఉప్పల శ్రీనివాస్‌గుప్త

**ఎల్.బి.నగర్, జులై 9 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం అవుతుందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి , జహీరాబాద్ పార్లమెంట్ ఇంఛార్జి ఉప్పల శ్రీనివాస్‌గుప్త పేర్కొన్నారు.ఉప్పల సమక్షంలో పార్టీకి చెందిన పలువురు నాయకులు బుధవారం ఉప్పల క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ లో చేరగా వారికి పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ లోకి ఆహ్వానించారు. బిఆర్‌ఎస్ పార్టీ కి చెందిన కందికంటి మహేందర్, కిరణ్, రమణయ్య, సునీల్‌కుమార్, గౌరీ, రంగారెడ్డి జిల్లా ఎస్టి సెల్ అధ్యక్షుడు ప్రమీల, దీపక్, రమ్య కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తుందని అన్నారు. ప్రజాపాలనకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలోకి వలసలు వస్తున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెసు పార్టీ సీనియర్ నాయకులు సత్యనారాయణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కంఠమేశ్వర అమ్మవారికి వెండి కళ్ళు, పట్టీల సమర్పణ



అమ్మవారికి పూజలు చేస్తున్న పవన్‌కుమార్, రాహుల్‌గౌడ్

**ఎల్.బి.నగర్, జులై 9 ప్రభాతవార్త:** కొత్తపేట డివిజన్ సత్యనగర్‌లోని శ్రీ కంఠమహేశ్వర ఆలయంలోని సురమాంబిక అమ్మవారికి వెండి పట్టీలు, వెండి కళ్ళును కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయకోటి పవన్‌కుమార్ సమర్పించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయం నిర్వాహకులు ఆయనను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిఆర్‌ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు రాహుల్‌గౌడ్, రమేష్‌గౌడ్, విజయ్‌గౌడ్, కాట విజయగౌడ్, స్వర్ణ, పింకీ, బిజెపి నాయకులు డివిజన్ అధ్యక్షులు మంచి రాజేష్, వగ్గుల సత్యనారాయణ, గట్టు మహేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం : ఏఈ రామకృష్ణ

**కుషాయిగూడ, జూలై 9, ప్రభాతవార్త :** సైనికుపూరి విద్యుత్ సెక్షన్ పరిధిలో ఈ మెయింటెనెన్స్ కారణంగా ఈనెల 10 గురువారం రోజున న విద్యుత్ సరఫరా లో పలు ప్రాంతాల్లో అంతరాయం కలుగుతుందని కుషాయిగూడ ఏఈ రామకృష్ణ తెలిపారు. డి టి ఆర్,మెయింటెనెన్స్, ట్రీ కటింగ్ కారణంగా గురువారం ఉదయం 10:00 నుండి1 గంటల వరకు సైనిక్పురి సబ్స్టేషన్ పరిధిలోని కెవి సైనిక్పురి విద్యుత్ ఫీడర్ పరిధిలో గల సైనిక్పురి ఈ సెక్టర్, వాయుపురి ప్రాంతాలలో, కుషాయిగూడ సబ్ స్టేషన్ పరిధిలోని 11 కె.వి రుక్మిణి పూరి ఫీడర్ పరిధిలోని శ్రీనివాస్ నగర్, అరుణ్ కాలనీ, నయా క్రాంతి నగర్ ప్రాంతాలలో అదేవిధంగా మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు సైనిక్పురి సబ్ స్టేషన్ 11 కెవి విజయపురి ఫీడర్ పరిధిలోని సైనిక్పురి ఈ సెక్టార్,విజయపురి, రుక్మిణిపురి,అయోధ్య నగర్, ఈశ్వరపురి ప్రాంతాల తో పాటు కుషాయిగూడ సబ్‌స్టేషన్ పరిధిలోని 11 కెవి శ్రీరాంనగర్ ఫీడర్ శ్రీరామ్ గర్, గాంధీనగర్, బాలాజీ ఎంక్లేవ్,అరుణ్ కాలనీ, శ్రీనివాస్ నగర్, రాందాస్ నగర్,లక్ష్మీ రెవెన్యూ ఆదిత్య నగర్ తో పాటు జనప్రియ సబ్స్టేషన్ పరిధిలోని 11 కేవీ సాధనా విహార విద్యుత్ ఫీడర్ సాధన విహార్ ,సంఘమిత్ర ఎంక్లేవ్, కట్ట మైసమ్మ కాలనీ ,కెసిఆర్ కాలనీ ప్రాంతాల లో విద్యుత్ సరఫరా లో మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు అంతరాయం కలుగుతుందని అందుకు ప్రజలు సహకరించాలని ఏఈ రామకృష్ణ కోరారు.

## మీర్‌పేట్ కార్పొరేషన్‌లో సార్వత్రిక సమ్మె విజయవంతం : దాసరి బాబు



మీర్‌పేట్ కార్పొరేషన్ ముందు నిరసన ప్రదర్శన నిర్వహిస్తున్న దాసరి బాబు, కార్మికులు

**సరూర్‌నగర్, జూలై 9 ప్రభాతవార్త:** దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను పురస్కరించుకొని బుధవారం బాలాపూర్ మండల సిఐటియు ఆధ్వర్యంలో ర్యాలీలు, నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. మండల సిఐటియు అధ్యక్షుడు దాసరి బాబు ఆధ్వర్యంలో బాలాపూర్ చౌరస్తాలో కార్మికులు, బిల్ కలెక్టర్లు, ఆశా వర్కర్లు, మెప్మా ఉద్యోగులు ర్యాలీ నిర్వహించారు. అదే విధంగా మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ముందు నిరసన ప్రదర్శన జరిపారు. ఈ సందర్భంగా దాసరి బాబు మాట్లాడుతూ కార్మికుల హక్కుల సాధన, డిమాండ్ల పరిష్కారం కోసం నిర్వహించిన సమ్మె విజయవంతం అయ్యిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు జగదీశ్, గొరెంకల నర్సింహ, చంద్రశేఖర్‌రెడ్డి, రెడ్యా నాయక్, యాదమ్మ, ప్రకాశ్, యాదయ్య, విజయ, భాగ్య, ధనంజయ, సిహెచ్ యాదయ్య, దాసరి నర్సింహలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ సంస్థాగత నిర్మాణ ఇంఛార్జి శివసేనారెడ్డికి పారిజాత శుభాకాంక్షలు




శివసేనారెడ్డిని అభినందిస్తున్న మాజీ మేయర్ పారిజాత

**సరూర్‌నగర్, జూలై 9 ప్రభాతవార్త:** రంగారెడ్డి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా ఇంఛార్జిగా నియమితులైన తెలంగాణ క్రీడాప్రాధికార సంస్థ (శాప్) ఛైర్మన్ శివసేనారెడ్డికి బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్, టిపిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి అభినందనలు తెలిపారు. శాప్ కార్యాలయానికి తరలివెళ్ళిన ఆమె అక్కడ శివసేనారెడ్డిని కలిసి శాలువాతో సన్మానించి అభినందించారు. అదే విధంగా మహేశ్వరం నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు బోయపల్లి రాఘవేందర్‌రెడ్డి కూడా శివసేనారెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## బాలాపూర్ చౌరస్తాలో జాతీయ విద్యార్థి దినోత్సవం

**సరూర్‌నగర్, జూలై 9 ప్రభాతవార్త:** మహేశ్వరం నియోజకవర్గంలోని బాలాపూర్ చౌరస్తాలో బుధవారం ఎబివిపి ఆధ్వర్యంలో జాతీయ విద్యార్థి దినోత్సవాన్ని అదే విధంగా ఎబివిపి ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చౌరస్తాలో ఎబివిపి జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రామావత్ సతీష్, నీరజ్, యువరాజ్, శివ, సంగెం మధు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడమే తమ లక్ష్యం : ఎమ్మెల్యే బలాల



అజంపురాలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే బలాల, ఎంఐఎం నాయకులు అబ్రార్ తదితరులు

**మలక్ పేట ,జూలై 9 , ప్రభాతవార్త:**

మలక్ పేట నియోజకవర్గం ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడమే తమ లక్ష్యమని మలక్ పేట నియోజకవర్గం ఎమ్మెల్యే అహ్మద్ బలాల పేర్కొన్నారు. అజం పురాలో గురువు ఎండలక్షలతో నిర్మించిన నూతన రోడ్ నిర్మాణం పనులను ఎమ్మెల్యే బలాల డివిజన్ ఎంఐఎం నాయకులు అబ్రార్ తో కలిసి ప్రారంభించారు. అదేవిధంగా డివిజన్ లోని జట్ పట్ నగర్, చంచలగూడ తదితర ప్రాంతాలలో ఎమ్మెల్యే బలాల, అబ్రార్ లు వివిధ శాఖల అధికారులతో కలిసి పాదయాత్ర చేసి స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బలాల మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారి సమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తున్నామని తెలిపారు. ప్రజల సమస్యలు తెలుసుకోవడం కోసం ప్రతినిత్యం క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజల అభివృద్ధి కోసం పాటు పడుతున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఇఇ పీర్ సింగ్, ఏఇ మల్లికార్జున్, నాయ కులు అలీం, కైసర్ తదితరులు పాల్గొన్నారు.